


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 26 జూన్ 2025 పేజీలు : 10


## పోరాడకుంటే సమస్యలు పరిష్కరించబడవు,

# అడగనిదే అమ్మైనా పెట్టదు



- హక్కుల సాధనకై అంబేద్కర్ సూచించిన మార్గం 'పోరాడు సమీకరించు బోధించు' ను అనుసరించడం ద్వారానే సమస్యలను అధిగమించవచ్చు
- విద్య వచ్చినవాడు ప్రపంచాన్ని జయించవచ్చు
- సమాజంలోని అసమానతలను, కుల వ్యవస్థను విద్యతోనే రూపుమాపవచ్చు
- ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు
- సమస్యలుంటే అర్థరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తాం
- గురుకులాల్లో ఎక్కడ ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచన
- ఉస్మానియా, కాకతీయ, బాసర యూనివర్సిటీలకు దళితులను విసిగా నియమించడం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రయత్న ఫలితమే
- అందోల్ పర్యటన సందర్భంగా ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

# కొత్త మెనూ.. పుష్టిగా తిను

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. సర్కార్ విద్యను బలోపేతం చేయడానికి కదులుతుంది. అవసరమైన సంస్కరణలు పెడుతుంది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పై దృష్టి సారించింది. మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేసింది. తాజాగా నూతన ఆహార పట్టిక అమలు చేయాలని ఆదేశించింది.





# భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఆర్ డి ఓ లను,మండల తహసీల్దార్ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.


# అయిల్ ఫామ్ రైతుల పట్ల నిర్లక్ష్యం



కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పై హరీష్ రావు ఈ సందర్బంగా మాట్లాడుతు నర్మేట లో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ప్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది గత బి ఆర్ ఎస్, కెసిఆర్ ప్రభుత్వంలో 300కోట్ల తో ప్యాక్టరీ నెలకొల్పం రైతులకు లాభదాయకమైన పంటలు పండాలని ఆయిల్ పామ్ ప్యాక్టరీలను నాటి సీఎం కెసిఆర్ ఏర్పాటు చేశారు సిద్దిపేట జోన్ కి 300కోట్లు తో ఆసియా ఖండంలోనే అత్యుతమైంది ప్యాక్టరీ నిర్మించాం ఆయిల్ తయారు చేసి ప్యాకింగ్ వరకు ఇక్కడే ఏర్పాటు జరుగుతుంది

# అయిల్ ఫామ్ రైతుల పట్ల నిర్లక్ష్యం





**సిద్దిపేట( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల పై హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతు నర్మేట లో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది గత బి ఆర్ ఎస్, కెసిఆర్ ప్రభుత్వంలో 300కోట్ల తో ఫ్యాక్టరీ నెలకొల్పం రైతులకు లాభదాయకమైన పంటలు పండాలని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను నాటి సీఎం కెసిఆర్ ఏర్పాటు చేశారు సిద్దిపేట జోన్ కి 300కోట్లు తో ఆసియా ఖండంలోనే అత్యుతమైంది ఫ్యాక్టరీ నిర్మించాం ఆయిల్ తయారు చేసి ప్యాకింగ్ వరకు ఇక్కడే ఏర్పాటు జరుగుతుంది కాళేశ్వరం ప్రాజెక్టు రంగనాయక సాగర్ నుండి నీళ్లు ఈ ప్రాజెక్ట్ కు అందిస్తున్నాం ప్రతి ఏడాది 10కోట్ల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నాం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే ఆయిల్ పామ్ సాగు మరియు ప్యాక్టరీ వచ్చింది కరువు ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు అయ్యిందంటే కెసిఆర్ వల్లనే అయింది ప్రభుత్వ జీతాగాళ్ళు వలె రైతులకు ఆదాయం వస్తుందిఅన్ని జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కు సహకరించాను కాంగ్రెస్ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ను నిర్లక్ష్యం చేస్తుంది కాంగ్రెస్ వచ్చాక కొత్తగా ఎక్కడ ఆయిల్ పామ్ సాగు చేయలేదు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు కు సహకరించాలీ బీజేపీ దేశంలోని రైతులను చిన్నచూపు చూస్తుంది బీజేపీ మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసూరు పోసుకుంది ఆయిల్ పామ్ రైతులకు తీవ్ర నష్టం చేస్తుంది కార్పొరేట్ల కు న్యాయం చేయడానికి దిగుమతి సుంకం తగ్గించి రైతులకు అన్యాయం చేస్తుంది ప్రతి ఏడాది లక్ష కోట్ల ఆయిల్ ను మనం దిగుమతి చేసుకుంటున్నాం తక్షణమే తగ్గించిన సుంకాన్ని కేంద్రం ఏదస్తానానికి తేవాలి, 27శాతం నుండి 17స్థానానికి తగ్గించింది ఈ కంపెనీ కి అవసరమైన నాలుగు మెగావాట్ల విద్యుత్ ను ఇక్కడ ఏర్పాటు చేశాం ఆగస్ట్ 2వ వారంలో మరో 40రోజుల్లో ఈ కంపెనీ ప్రారంభం అవుతుందిరైతులకు ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు వెంటనే చెల్లించాలి వెంటనే రిఫైనరీ ప్యాకింగ్ యూనిట్ కి టెండర్ పిలిచి పనులు పూర్తి చేయాలి కెసిఆర్ ముందుచూపుతో ఇక్కడ ఏర్పాటు చేయడం శుభపరిణామం ఈ ప్రాంత ప్రజలకు ఈ ఫ్యాక్టరీ వరం, యువత కి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు వస్తాయి కార్యక్రమంలో జాప శ్రీకాంత్ రెడ్డి ఎడ్ల సోమిరెడ్డి రావుల సారయ్య, కోల రమేష్ గౌడ్ పాల్గొన్నారు

## బాధితునికి సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**కోరుట్ల :** పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారంజిల్లా ఎస్పీ కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి,రికార్డ్ లను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు ,ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్వోపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సిఐ సురేష్ బాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని,సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పొలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కలను నాటారు.

## బార్ కౌన్సిల్ చైర్మన్‌ను సన్మానించిన నోటరీ అడ్వకేట్ల సంఘం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నోటరీ అడ్వకేట్ లకు బార్ కౌన్సిల్ అండగా నిలుస్తుందని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గంజి యాదగిరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హై కోర్టులోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ కే. సునీల్ గౌడ్, కార్యదర్శి వి.నాగలక్ష్మి లను కలిసారు. కృతజ్ఞతపుర్వకంగా ముగ్గురిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రాక్టీస్ చేస్తున్న నాలుగువేల మంది నోటరీ అడ్వకేట్ల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని అన్నారు. కొద్దిరోజుల క్రితం తాము వినతిపత్ర రూపంలో పలు సమస్యలను బార్ కౌన్సిల్ కు సమర్పించడం జరిగిందని అన్నారు. అందుకు సమ్మతించి తమకు న్యాయం చేసిన బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శిలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. భవిష్యత్తులో కూడా బార్ కౌన్సిల్ తమకు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నామని గంజి యాదగిరి అన్నారు

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్ :** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్ లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్లో ఉంటూ పాఠశాలలో వి ద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆకాంక్షించారు. తెలం గాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యాన గర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అద్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమా వేశం జరిగింది.

## జోడు లింగాల జోగి నాథుడశికి గిరి ప్రదక్షణ



**అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి):** జోగిపేటలో ప్రఖ్యాతిగాంచిన జోడు లింగాల జోగినాథ స్వామికి అమావాస్య సందర్భంగా గిరి ప్రదక్షణ నిర్వహించారు. బుధవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన గిరిప్రదక్షిణకై భక్తులు వందలాదిగా తరలివచ్చారు. ప్రతినెల అమావాస్య సందర్భంగా నిర్వహిస్తున్న ఈ గిరిప్రదక్షిణ ఇటీవల వార్షికోత్సవం సందర్భంగా ప్రారంభమై నిర్విఘ్నంగా కొనసాగుతుంది. దాదాపు 5 కిలోమీటర్ల మేర ఉండే ఈ గిరి ప్రదక్షణలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పాటలు పాడుతూ భగవన్నామస్మరణ చేస్తూ ప్రదక్షిణ పూర్తిచేసి, జోగినాథ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతీ నెలా అమావాస్య సందర్భంగా జరుగుతున్న గిరిప్రదక్షిణలో తాము క్రమం తప్పకుండా పాల్గొంటున్నామని, గిరి ప్రదక్షణలో పాల్గొని జోగినాథ స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, మానసిక ప్రశాంతతతో పాటు సరైన వ్యాయామం కూడా జరుగుతుందని భక్తులు అన్నారు. ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్నవారు గిరిప్రదక్షిణ లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆలయ పూజారి సూచించారు.

## వికసిత్ భారత్ భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం. దశరథ్ సిందోల్

**కల్హే ర్. 25.జూన్ టప్రజాజ్యోతి.ఊ** సంగారెడ్డి జిల్లాలోని సిందోల్ దశరథ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ గారి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు. మండలంలోని చాప్ట కే, సీతారాం తాండలలో బీజేపీ పార్టీ 11 సంవత్సరాలలో చేసిన కార్యక్రమాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నరేంద్రమోడీ గారు 11 సంవత్సరాల కాలంలో ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేశారు.స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశుధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి 4వ స్థానంలో ఉంచారాని అన్నారు.అలాగే పీఎం శ్రీ పథకంకి చాప్ట జిల్లా పరిషత్ స్కూల్ మంజూరు అయిందని ఆ పథకం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ నర్సింలు సార్ గారికి సన్మానించారు.పీఎం శ్రీ పథకం ద్వారా చాప్ట జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు జరుగుతోందని అన్నారు.రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్, బూత్ అధ్యక్షులు రాంజీ, నావనాథ్,అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాడకుంటే సమస్యలు పరిష్కరించబడవు, అడగనిదే అమ్మైనా పెట్టదు





హక్కుల సాధనకై అంబేద్కర్ సూచించిన మార్గం 'పోరాడు సమీకరించు బోధించు' ను అనుసరించడం ద్వారానే సమస్యలను అధిగమించవచ్చు

విద్య వచ్చినవాడు ప్రపంచాన్ని జయించవచ్చు

సమాజంలోని అసమానతలను, కుల వ్యవస్థను విద్యతోనే రూపుమాపవచ్చు

ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

సమస్యలుంటే అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తాం

గురుకులాల్లో ఎక్కడ ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచన

ఉస్మానియా, కాకతీయ, బాసర యూనివర్సిటీలకు దళితులను విసిగా నియమించడం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రయత్న ఫలితమే

అందోల్ పర్యటన సందర్భంగా ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి):** పోరాడకుంటే సమస్యలు పరిష్కరించబడవని, అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదని హక్కుల సాధనకై అంబేద్కర్ సూచించిన మార్గం 'పోరాడు సమీకరించు బోధించు' ను అనుసరించడం ద్వారానే సమస్యలను అధిగమించవచ్చు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం ఆందోలులో పర్యటించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముందుగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆందోల్ మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అందోలులోని గురుకుల పాఠశాల సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో కొనసాగుతున్న బోధన, వారికి అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. అనంతరం వంటశాలను సందర్శించి వంటలు వండేందుకు ఉపయోగిస్తున్న వస్తువులు నాణ్యమైనవేనా..? హైజినిక్ గా వండుతున్నారా? అనే విషయాలు పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. ఇది ఎస్సీ ఎస్టీ కమిషన్ చెట్టు దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అంటూ ఉపాధ్యాయులను ఉద్దేశించి మళ్లీ వచ్చినప్పుడు చెట్టు ఎదుగుదలను పరిశీలిస్తానని చమత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతులలో రూపుదిద్దుకుంటుందని విద్యకు నిలయాలైన గురుకులాలు బాగుండాలని అన్నారు. దేశం అభివృద్ధి కావాలన్నా రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా గ్రామం అభివృద్ధి కావాలన్నా ముందు విద్యావ్యవస్థ గాడిన పడాలని అన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలను తమ ఎస్సీ, ఎస్టీ కమిషన్ విజిట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కి నివేదిక ఇచ్చిన ఫలితంగా విద్యార్థులకు అందించే మెనులో అవసరమైన మార్పులు చేయడం జరిగిందన్నారు. 40శాతం మెస్ చార్జీలు, 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం ద్వారా ముఖ్యమంత్రి దాతృత్వం చూపించారన్నారు. మా ప్రయత్నం ద్వారా గురుకులాలకు అందించే ఛార్జీల పెంపకం ఫలించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పలు యూనివర్సిటీలకు రిజిస్ట్రార్లుగా వీసీలుగా ఎస్సీ ఎస్టీలను నియమించినందుకు సీఎం రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి యూనివర్సిటీలకు వీసీలుగా.. రిజిస్ట్రార్లుగా.. అవకాశం రాలేదని సీఎం దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ సూచనల మేరకు ఉస్మానియా, కాకతీయ, ట్రిబల్ ఐటీ బాసర లకు దళితులను వీసీలుగా నియమించడం జరిగిందన్నారు. 'పోరాడు సమీకరించు బోధించు' అన్న అంబేద్కర్ విధానానికి అనుగుణంగా మనం నడుచుకుంటే సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. అడగనిదే అమ్మైనా భోజనం పెట్టదు అనే విషయాన్ని గుర్తుంచుకొని బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ తో జిల్లా మంత్రితో జిల్లా ఇన్చార్జి మంత్రితో ముఖ్యమంత్రితో ఇలా అవసరమైన చోట సమస్యను ప్రస్తావించి, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. బాసరలోని ట్రిబుల్ ఐటీ హాస్టల్ భోజన విధానంలో తరచూ తలెత్తుతున్న లోపాలను సవరించడానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ రిపోర్టు ప్రకారం పలు మార్పులు చేయడం ద్వారా సమస్యలు పరిష్కరించబడినవని అన్నారు. విద్య వచ్చినవాడు ప్రపంచాన్ని జయించవచ్చు. కుల వ్యవస్థ నిర్మూలన సమాజంలోని అసమానతలను రూపుమాపడం విద్యతోనే సాధ్యం అని, విద్యకు దూరంగా ఉండకూడదని ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలలో బాగా చదివి, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని రాష్ట్రస్థాయిలో చదువుల్లో, క్రీడల్లో అందోల్ విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలుంటే అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందిస్తామని, అందోలు గురుకుల విద్యార్థుల అరికాలుకు ముల్లు అంటితే పంటితో తీసివేస్తాం అన్నారు. ఎస్సీ ఎస్టీల సమస్యలపై, బడుగు బలహీన వర్గాల సమస్యలపట్ల అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.


# ఉద్యోగ పదోన్నతి వీడ్కోలు అభినందన సభ. ఎంపీడీవో రమేష్ బాబు

కల్హే ర్. 25.జూన్. ట ప్రజా జ్యోతి ఈ

సంగారెడ్డి జిల్లాలో ని మండల కేంద్రమైన కల్హే ర్ లో ప్రభుత్వ ఉద్యోగరీత్యా ఎం. శ్రీనివాసులు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తమ విధులను నిర్వహిస్తూ స్థానిక ప్రజల యొక్క మనలను మరియు స్థానిక ప్రజాపాలకులైన నాయకుల ప్రశంసల అందుకున్న విధి నిర్వహణ నిర్లక్ష్యం వహించకుండా విధులను నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అందించిన ఉద్యోగ పదోన్నతి పదవి ఎంపీడీవో గా మండల కేంద్రమైన కంగ్టి వెళ్లడం జరుగుతుంది.. సహకార సహ ఉద్యోగులు గ్రామపంచాయతీ సెక్రటరీలు ప్రజా నాయకులు తదితరులు ఈ సభా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగ ఉన్నతి పొందిన శ్రీనివాసులు కి అభినందనలు తెలిపారు




# ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ. శంబిపూర్ రాజు



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 25:** దర్శ అమావాస్య ను పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ. శంబిపూర్ రాజు దర్శించుకున్నారు.బుధవారం ఎమ్మెల్సి దర్శనం కోసం రాగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ ఏడుపాయల దేవాలయ మాజీ చైర్మన్ పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి లు సాధారంగ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మరియు యువ నాయకులు ఎల్లపూర్ అజయ్ ,అంతోల్ల అభిలాష్ ,కసాపురం కిరణ్ , చేదల అరుణ్ , భువన చంద్ర తదితరులు ఉన్నారు.

# టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వి ఆర్ ఏ వృత్తి...



**ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి ఘటన** మనోహరబాద్ మండల పరిధిలోని దండుపల్లి వద్ద బుధవారం, చోటు చేసుకుంది. ఎస్సై సుభాష్ గౌడ్, తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన కుక్కదువు మల్లేష్,చోళీపేట యాదయ్య ఇద్దరు టీవీఎస్ మోటార్ వాహనంపై పని నిమిత్తం మనోహరబాద్ వెళ్తుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో మల్లేష్( 56 ) అక్కడిక్కడే మృతి చెందిగా యాదయ్య కు తీవ్ర గాయాలు కాగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి ఎస్సై సుభాష్ గౌడ్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య


**అందించాలి: ఎంఈవో**



**సిర్గాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం ఎంఈవో నాగారం శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు డీఈవో జారీచేసిన ఉత్తర్వుల ప్రతి ని అందజేశారు. అనంతరం ఎంఈఓ స్పందించి మండలంలోని మూడు ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా అడ్మిషన్, ఉచిత విద్య ను అందించాలని సూచించారు. ఇందులో శ్రీనివాస్, మౌలానా, నరసింహ, రమేశ్, యూనుస్ ఉన్నారు.

# ఆందోలులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఏర్పాటు చేయండి

**-మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేత**



**అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య జోగిపేట వచ్చిన సందర్భంగా ఆందోలులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం జోగిపేటకు చేరుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాల మహానాడు నాయకులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు అందోల్ మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ కేంద్రం ఆందోలులో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను శాలువాతో సత్కరించారు. కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యతో ఫోటోలు దిగడానికి మాల మహానాడు నేతలు పోటీపడ్డారు. అనంతరం మాల మహానాడు నేతలు మాట్లాడుతూ గడిచిన ఎన్నో ఏళ్లుగా తాము జరిపిన ప్రయత్నాలు, అందించిన వినతులు ఫలించలేదని అందుచేత మీరు ప్రత్యేక చొరవ తీసుకొని సంగుపేట శివారుకు అనుకోని ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1141 లో రెండు ఎకరముల భూమి కేటాయించి అందులో అంబేద్కర్ భవనం, బుద్ధ విహార్ ఏర్పాటు చేయుటకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భక్కి వెంకటయ్య అనుచరులు, మాల మహాను నేతలు పాల్గొన్నారు.

# ఆందోలులో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మొదలైన చేరికలు

**-మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రశాంత్ బిఆర్ఎస్ లో చేరిక**



**అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఆందోల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు మొదలయ్యాయి. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రశాంత్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పట్లోళ్ల ప్రశాంతను పరిచయం చేయగా హరీష్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అధికారంలో ఉన్న పార్టీ నుండి బిఆర్ఎస్ లో ఎందుకు చేరుతున్నావని హరీష్ రావు ప్రశాంత్ ను ప్రశ్నించగా ప్రశాంత్ స్పందిస్తూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కూడా అవలేదు. ఈ కొద్ది కాలంలోనే పూర్తి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల తూతూ మంత్రంగా అమలు చేయడం తనను బాధించిందని ప్రశాంత్ అన్నాడు. రైతులకు రైతు భరోసాను రెండు మార్లు ఎగ్గొట్టడం, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ అందించకపోవడం, కెసిఆర్ కిట్టు పక్కన పెట్టడం, కళ్యాణ లక్ష్మికి లంచాలు అడగడం, తులం బంగారం పత్తా లేక ఆడబిడ్డలకు ఇస్తానన్న 2500 ఇయ్యలేక రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పు దొరకడం లేదని జూటా మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందునే ఈ దఫా రైతుబరోసా రైతులు అందుకోగలుగుతున్నారని లేకుంటే ఈ సారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టేదని వాపోయాడు. ఇస్తానన్న హామీలు ఇవ్వక గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఎగ్గొడుతూ జూటా మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చేష్టలతో విసిగిపోయిన తాను పార్టీ మారాలన్న నిర్ణయానికి వచ్చి పార్టీ మారుతున్నట్లు చెప్పారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి, కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న పనులకు ఏ మాత్రం పోలిక లేదని, కాంగ్రెస్ నాయకులు జేబులు నింపుకుంటున్నారని, కెసిఆర్ లాగా ప్రజా అవసరాలు గుర్తుఎరిగి పథకాలు సృష్టించడం లేదని, బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధికి పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నాడు. అనంతరం ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై నాయకుల తీరుపై ఆందోల్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఎప్పుడు ఎలక్షన్లు వచ్చినా ఆందోల్ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆందోలులో మెజారిటీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అనుయాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**హుస్నాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 1 డాక్టర్స్ రైతు బజార్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బుధవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించి, ఉచిత శిబిరం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 15 మంది వైద్యులు వివిధ విభాగాలకు చెందిన సేవలను అందించనున్నారు. కావున ఈ శిబిరంను ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, అధ్యక్షుడు డాక్టర్ కోండి సప్త ఋషి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమాదేవి, కోశాధికారి సందీప్ కుమార్, సలహా దారులు డాక్టర్ ధర్మ నాయక్, జాగిరి తిరుపతి తదితరులు తెలిపారు.

## వర్షాల కోసం గంగా పూజలు

**లి మహిళల ప్రత్యేక అర్చన**



**జహీరాబాద్, జూన్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల ఝరాసంగం వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ ఝరాసంగం మండలం లోని బర్దీపూర్ గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్, కుప్పానగర్, అల్లీపూర్, మాచ్నూర్ తదితర గ్రామాలకు చెందిన మహిళలు ఈ గంగా పూజలో పాల్గొన్నారు. మహిళలు రాగి కలశాలలో నీటిని నింపి ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపు అనంతరం దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుని, ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్‌తో కలిసి జ్యోతిర్లింగాలకు గంగాజలంతో జలాభిషేకం చేశారు. మహా మంగళహారతి నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి, రేణుక మాత, పంచ వృక్షాలకు తదితర దేవతామూర్తులకు వర్షాల కోసం ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని భగవంతుడిని వేడుకున్నామని మహిళలు తెలిపారు. అంతకు ముందు వరుణదేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి మహిళలు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, నందిని గిరి మాత, శ్రీపాద్ స్వామి, అనిత, సురేఖ, శివాని, అంజమ్మ, జ్యోతి, పార్వతమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు

### జూలై 9న సమ్మె

**సీఐటీయూ ఆధ్వర్యంలో పలు పరిశ్రమల్లో సమ్మె నోటీసుల అందజేత**

**సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్**



**జహీరాబాద్, జూన్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9న జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ కోరారు. ఈ రోజు జహీరాబాద్ లోని పలు పరిశ్రమల్లో సమ్మె నోటీస్ లను యాజమాన్యాలకు అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్ద ఎత్తున కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చి బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతి రేకంగా నిర్ణయాలు చేయడం సరైన పద్ధతి కాదు అని, కార్మిక చట్టాలు పరిరక్షించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను ఒక్క కలం పోటుతో కేంద్ర ప్రభుత్వం తీసేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం దేశ వ్యాప్తంగా ఐక్యమవుతున్నారని, జహీరాబాద్ ప్రాంతంలో కూడా కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ నాయకులు నారాయణ, విజయ్ పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**సంగారెడ్డి , జూన్ 25 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఆర్ డి ఓ లను,మండల తహసీల్దార్ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్, డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనేపరిష్కరించాలని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన



దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణజ రపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించిపరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీందర్ రెడ్డి ,అశోకచక్రవర్తి ,పాండు, రామ్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



**కొడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 25** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై బుధవారం మండల పరిధిలో ని తునికి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ రెడ్డి విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పైన దృష్టి కేంద్రీకరించాలని ఎలాంటి చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు మాదక ద్రవ్యాలతో ఎంతోమంది జీవితాలు నాశనమయ్యాయని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అందువల్ల విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు చిన్ననాటి నుండి సామాజిక బాధ్యత అలవర్చుకోవాలన్నారు మాదక ద్రవ్యాలను విషయాలు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయునన్నారు సెల్ ఫోన్లకు వీలైనంత దూరంగా ఉండాలి అన్నారు. మత్తు పదార్థాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీసు సిబ్బంది ప్రిన్సిపాల్ హరిబాబు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జూలై 30 వరకు ఎస్సీ ఎస్టీ కేసులు,
# భూముల సమస్యలు పరిష్కరించాలి







రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సంగారెడ్డి కలెక్టరేట్లో ఎస్సీ ఎస్టీ కమిషన్ కుల సంఘాల నాయకులు, అధికారులతోసమీక్ష

జిల్లాలో ప్రతి నెల అన్ని మండలాలలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాల

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాలి

అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి



**సంగారెడ్డి , జోన్ 25 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-జులై 30వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ కేసులో భూముల సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్వహించినట్లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధ్యక్షతన జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారుల నిర్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ కేసులు జూలై 30వ తేదీలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి నెల అన్ని మండలాలలో పౌర హక్కుల దినోత్సవం కచ్చితంగా నిర్వహించాలన్నారు . ఈ కార్యక్రమానికి తహసీల్దారులు ,ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు . అలా హాజరుకాని అధికారులకు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఎస్ నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసమే వినియోగించాలన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ పథకంపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందేల చూడాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ హాస్టల్ లో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు ఎస్సీ ఎస్టీ లకు 41 శాతం కేటాయించినందుకు జిల్లా యంత్రాంగాన్నీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ భూ సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుకూలంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం రమేష్, రాంబాబు నాయక్, శంకర్, నీలాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని విక్రయిస్తే జైలుకే

: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో, పరిధిలో గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా జైలుకు పంపిస్తామని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రైతు భరోసా, కరెంట్ కనెక్షన్, పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గతంలో గంజాయి సాగు చేసి జైలుకు వెళ్లిన వారికి రైతు భరోసా పథకాన్ని నిలిపివేశారని ఎస్సై వెంకట్ రెడ్డి గుర్తుచేశారు.

## పదోన్నతి పొందిన ఎస్సైని సన్మానించిన పాత్రికేయులు

నిజాల్ని నిర్భయంగా రాయడమే పాత్రికేయ వృత్తి ఎస్సై వెంకట్ రెడ్డి





**సిర్గాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి ఇటీవలే ఎస్.హెచ్.ఓ ప్రమోషన్ పొందిన సందర్భంగా బుధవారం పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... వాస్తవాలను సేకరించి నిజాన్ని నిర్భయంగా రాయడమే పాత్రికేయ వృత్తి అని, క్రైమ్ సమాచారాన్ని సేకరించి, పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసి సహకరించాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన. మానసిక స్థితిగతులకు పైమత్తు పదార్థాల ప్రభావంపై అవగాహన.

కల్హే ర్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం.

... **కల్హే ర్. 25. జూన్. ట ప్రజా జ్యోతి..,ఊఁం** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో మత్తు పదార్థాల మరియు మాదకద్రవ్యాల సేవలం వలన జరిగే నష్టాలను వాటి వలన కలిగే కష్టాలను ప్రకృతికి వికృతికి జీవనశైలికి సమాజానికి. గొప్ప గొప్ప కలలు కన్నతమ్మ తల్లిదండ్రులకు మానేసిక శోభ కలిగించే పెనుభూతమై నేటి యువతకు శాపమై వెంటాడుతున్న మాదకద్రవ్యాల సేవనం చెడు అలవాటును దాని వలన కలిగే నష్టాల గురించి అవగాహన కలిగి అవగాహన కలిగించడానికి గ్రామంలో పాఠశాలకు చెందిన విద్యార్థుల తో కలిసి ర్యాలీగా మాదకద్రవ్యాల సేవనం మానసిక శోభ కలిగిస్తుందని సమాజంలో ఉన్న పేరు ప్రఖ్యాతలను నాశనం చేస్తుందని నేటి యువతే రేపటి భవిష్యత్తు కావున. మాదక ద్రవ్యాలను అన్ని వ్యక్తులకు గాని అందించే వ్యక్తులకు గాని సేవించి వ్యక్తులను గాని పలు రకం ల శిక్షలు ఉంటాయని అటువంటి వారి యొక్క ఆచూకీ సమాచారం అందించిన వారి పేరు ను యొక్క గోప్యతగా ఉంచడం జరుగుతుందని. మాదకద్రవ్యాలు అమ్ముతున్న వారికి భారతీయ శిక్ష




స్మృతి ప్రకారం పలు రకాల శిక్షలు ఉంటాయని ఇటువంటి వారి యొక్క వారికి సహకరించడం గాని వారితో ఎలాంటి లావాదేవులు కూడా చేయడం మంచిది కాదని యువతకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజా నాయకులు యువకులు ప్రజా సంఘాలు తదితరులు పాల్గొని ఈ రాలిని జయప్రదం చేయడం జరిగింది

# సంగారెడ్డి మెడికల్ కళాశాలను సందర్శించిన వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ



ఆసుపత్రిలో మౌలిక వసతుల పరిశీలన

మెడికల్ కళాశాల, బోధన్ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం పర్యవేక్షణ కమిటీల ఏర్పాటు

విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కమిటీ సభ్యులు

**సంగారెడ్డి , జూన్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, బోధన్ ఆసుపత్రులలో మౌలిక వసతులు మెరుగు కోసం నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందించేందుకు అవసరమైన అధునాతన సౌకర్యాలను కల్పించడం కోసం ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీలను నియమించింది సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ లో డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం, డైరెక్టర్ జనరల్ డి సి ఏ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,డిఎంఈ నుండి విమల థామస్, అసిస్టెంట్ డీఎంఈ డాక్టర్ వాణి ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధా మాధురి, సభ్యులుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల పర్యవేక్షణ కమిటీ (ఎంసీఎంసీ) సభ్యులు బుధవారం సంగారెడ్డి మెడికల్ కళాశాలను, బోధన ఆసుపత్రిని



సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వార్డులను బ్లడ్ బ్యాంకు ను, ఐసీయును విద్యార్థుల తరగతి గదులను, ల్యాబ్ లను , హాస్టల్ గదులను పరిశీలించారు. జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ నిబంధనల మేరకు ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఇంకా కావలసిన సౌకర్యాలు కు ప్రతిపాదనలు రూపొందించారు. ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు అవసరమైన అధునాతన సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపల్, ఆస్పత్రి సూపరిండెంట్లను ఈ సందర్భంగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను వెంటనే నిర్మాణం పూర్తయ్యేలా చేసి వినియోగంలోకి తేవాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు, విద్యార్థులకు రవాణా కోసం బస్సుల ఏర్పాటు, ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో భద్రత చర్యలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఆర్ బి డి ఈ రవీందర్ రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## కాళేశ్వరం తీర్థయాత్ర కొరకు సిద్ధంగా ఉన్న రాష్ట్ర రవాణా రోడ్ సంస్థ బస్సులు..

డిపో మేనేజర్. మల్లేశం




**కల్హే ర్. 25.జూన్.ట ప్రజా జ్యోతి ఊ** . సంగారెడ్డి జిల్లాలోని ఏకైక బస్సు సౌకర్యం కలిగిన డిపో మేనేజర్ మల్లేశం యాత్రికులు ఉద్దేశించి ప్రకటన చేస్తూ శుక్రవారం రోజున ఉదయం 8 గంటలకు ఒక సూపర్ డీలక్స్ బస్సు.ఒక ఎక్స్ ప్రెస్ బస్ నారాయణఖేడ్ నుంచి కాళేశ్వరం తీర్థయాత్ర కొరకు బస్సు బయలుదేరుతుంది. మధ్యన. వేములవాడ. కొండగట్టు. ధర్మపురి. గూడెం సత్యనారాయణ స్వామి. రాత్రి కాళేశ్వరం చేరుకుంటుంది. ఉదయం దర్శనం తర్వాత తిరుగు ప్రయాణంలో రామగుండం. మిడ్ మన డ్యాం. వర్గల్ లక్ష్మీ అమ్మవారు. సిద్దిపేట్. మెదక్. ఏడుపాయలు. రెండు రోజుల యాత్ర. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సూపర్ డీలక్స్ 1600 రూపాయలు ఎక్స్ప్రెస్ 1400 రూపాయలు మాత్రమే ఆసక్తి గల తీర్థయాత్ర చేయడానికి మంచి అవకాశం అని వెళ్ళదలుచుకున్నవారు టికెట్ను బుక్ చేసుకోవాలని డిపో మేనేజర్ మల్లేశం.తెలిపారు. బుకింగ్ నెంబర్.%ఎ. చీఎం% 9959223170. 9441071134. 9676667703.. ఒకరోజు టైం మాత్రమే ఉంది త్వరగా బుక్ చేసుకోవాలని డిఎం. మల్లేశం తెలిపారు

## అర్హులైన దివ్యంగులకు వారికి పెన్షన్స్ ఇవ్వాలి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం



**సిర్గాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మాల్సూర్ నాయక్ ను బుధవారం కెవిపిఎస్ జిల్లా నాయకులు బి.శ్రీనివాస్ కలిసి దివ్యాంగులందరికీ పెన్షన్స్ ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.శ్రీనివాస్ మాట్లాడుతూ. ..అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలో అర్హులు ఉన్న పింఛన్లు రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దివ్యాంగునికి 90 వైకల్యం ఉన్న పెన్షన్ రావడంలేదని, వెంటనే ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పందరి శ్రీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన సదస్సు

**కల్హే ర్./నారాయణఖేడ్. 25.జూన్. ట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నర్సప్ప,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, న్యాలకల్ మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం పై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, మాట్లాడుతూ...సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ



ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారికి కాపాడవచ్చు అన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంతో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడినట్లుగా.ఎవరిలోనైనా ఉపాధ్యాయులు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా.ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది సీనియర్ జర్నలిస్టు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మెనూ.. పుష్టిగా తిను

- కేజీబీవీ విద్యార్థులకు పెరిగిన మెస్ ఛార్జీలు
- అందనున్న పౌష్టికాహారం
- సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



**జగదేవపూర్: జూన్ 25(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. సర్కార్ విద్యను బలోపేతం చేయడానికి కదులుతుంది. అవసరమైన సంస్కరణలు పెడుతుంది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పై దృష్టి సారించింది. మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేసింది. తాజాగా నూతన ఆహార పట్టిక అమలు చేయాలని ఆదేశించింది. నెలలో రెండుసార్లు మాంసాహారంతో పాటు వారంలో ఐదు సార్లు గుడ్లు రోజు నెయ్యి వడ్డించనున్నారు. పకడ్బందీగా నూతనమైన అమలు చేసే క్రమంలో కొత్త వంటకాలు తయారీపై ఇటీవల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పెరిగిన మెస్ చార్జీలు... సిద్దిపేట జిల్లాలోని మొత్తం 23 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు ఉన్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సరికొత్త రుచులతో వంటకాలు చేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచింది. గతంలో ఒక విద్యార్థికి నెలకు మెస్ చార్జీ 1225 ఉండేది. ఇప్పుడు 1740కి పెంచింది. రోజువారి మెస్ ఇలా... ఉదయం.. అల్పారంలో టమాటా, కిచిడి, రాగి జావ, ఇడ్లీ, సాంబార్, పాలు, బూస్ట్, పూరి, పులిహోర, బోండా, ఉప్మా, చపాతి, జీరా రైస్, అరటిపండు. మధ్యాహ్నం...అన్నంతో పాటు టమాట పప్పు, నెయ్యి, రసం, పెరుగు, ఉడికించిన గుడ్డు, చికెన్, మటన్. సాయంత్రం.. ఉడికిన పెసర్లు, శనిగలు, ఎగ్ బజ్జీ, బెల్లం పల్లిలు, అల్లం చాయ్, మిల్లెట్ బిస్కెట్లు, పకోడీ. రాత్రి.. అన్నంతో పాటు వివిధ రకాల కూరలు సాంబార్ బట్టర్ మిల్క్ అందించనున్నారు. పర్యవేక్షణతో అక్కగా అమలు.. ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నూతన మెనూను రూపొందించింది. దీని అమలుకు కార్యచరణ సిద్ధం చేసింది. అయితే దీనిని అమలు చేయడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు తరచు పరిరక్షణ చేస్తేనే కొత్త ఆహార పట్టిక పకడ్బందీగా అమలయ్యే అవకాశం ఉన్నది. నూతన మెనూను అందిస్తాం..స్రవంతి, ప్రత్యేక అధికారి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నూతన మెనూ పక్కగా అమలు చేస్తాం. విద్యార్థికి ఏ రోజు ఎంత ఇవ్వాలనేది సూచిక ద్వారా వివరిస్తాం. చదువుతోపాటు బాధ్యతగా పౌష్టికారమందేలా చూస్తాం. తరచూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉంటుంది. పాఠశాలలో 215 మంది విద్యార్థులకు నాణ్యమైన, భోజనం, నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యంగా పనిచేస్తాం.

## 'సంవిధాన్ హత్యా దివస్' పై ప్రజలకు అవగాహన కల్పించండి

**-ఆందోల్ బిజెపి నేతలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ సూచన**



**అందోలు, జూన్ 25, (ప్రజా జ్యోతి):** 1975లో ఇందిరా గాంధీ హయాంలో దేశంలో అమలుపరిచిన ఎమర్జెన్సీ ఆపత్కాల్ కాదని, అది సంవిధాన్ అత్యాధివస్ అని అన్నారు. ఈ అంశం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, యువ సమూహాల మధ్య చర్చ జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ ఆందోల్ బిజెపి నేతలకు సూచించారు. సంవిధానాత్య దివస్ సందర్భంగా జిల్లాలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ ఆందోల్ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆందోల్ నియోజకవర్గ నాయకులతో ప్రేమేందర్ మాట్లాడుతూ.. అధికారం చేతులు మారుతుందనే దురుద్దేశంతో ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి, ఎన్నో లక్షల మంది చావులకి కారణం అయ్యిందని, "కుటుంబ నియంత్రణ" ఆపరేషన్లు కేవలం హిందువులకే చేయించిందని, అవి వికటించి చాలా మంది చనిపోయారన్నారు. ఇలా ఇందిరా గాంధీ చేసిన దారుణాలు అన్ని ఇన్ని కావని ఇప్పటి యువకులు చరిత్రలో జరిగిన నిజాలు తెలుసుకోవాలి. 1975 జూన్ 25 నేటికి సరిగ్గా 50 ఏళ్ల క్రితం భారత ప్రజాస్వామ్యానికి చీకట్లు అలుముకున్నాయని, నిద్రిస్తున్న దేశమంతా అర్ధరాత్రి సమయంలో చెరసాలగా మారిపోయిందన్నారు. బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందిన భారత దేశం ప్రజాస్వామ్యాన్ని ఎంచుకుంది. కానీ 28 ఏళ్లకే దేశ దేశ ప్రజలు దాన్ని కోల్పోయారు. జూన్ 25, 1974 అర్ధరాత్రి 11.45గం.కు ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సిఫార్సుతో రాజ్యాంగంలో ఆర్టికల్ 352లోని 1వ నిబంధనతో దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆ రాత్రే దేశమంతా కారాగారంగా మారిపోయింది. ఎమర్జెన్సీని ప్రశ్నించిన జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ, చరణ్ సింగ్, ఆచార్య కృపలానీ, అశోక్ మెహతా, జార్జ్ ఫెర్నాండెజ్, మధుదండావతే, రామకృష్ణ హెగ్డే, రాజ్‌నారాయణ్ తదితర నాయకులతో సహా దేశ వ్యాప్తంగా 1,40,000 మందికి పైగా రాజకీయ, సామాజిక కార్యకర్తలు, ప్రత్యర్థులను జైలుకు పంపారు. పౌరహక్కులను, ప్రాథమిక హక్కులను పాతరేసింది. భావప్రకటన, పత్రికా స్వేచ్ఛకు సంకెళు వేసింది. చరిత్రలో జరిగిన మారణకాండను, రాక్షస పాలనను నేటి తరానికి తెలయజేయాలి. సంవిధాన్ హత్య దివస్ కాలంలో ప్రజా హక్కుల కోసం పోరాడిన పార్టీగా, ప్రజల పక్షాన నిలబడిన పార్టీగా బిజెపిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. 50 ఏళ్ల నాటి ఎమర్జెన్సీ విషాద ఘటనకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పలేదు కదా కనీసం విచారం కూడా వ్యక్తం చేయలేదని గుర్తు చేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాన్ని ప్రజలతో చర్చించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి, ఆందోల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మఠం చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివ శంకర్, ఎస్టీ మోషన్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి భూమయ్య, సీనియర్ నాయకులు శివ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై రఘుపతి

**రాయపోల్ జూన్ 25 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు, మాదక ద్రవ్యాల వినియోగం వాటి ద్వారా ఎదుర్కొనే పరిణామాల గురించి రాయపోల్ ఎస్సై రఘుపతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ నేడు యువత డ్రగ్స్ కు అలవాట్లు పడుతున్నారని వాటి ద్వారా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల మానసికంగా విచక్షణ కోల్పోయి దొంగతనం, మర్డర్, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలవుతున్నారు. ఇటువంటి వ్యక్తులు కుటుంబానికి, సమాజానికి అత్యంత ప్రమాదకరంగా తయారవుతారు. విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలంటే విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కల్తీ కల్లు గంజాయి వంటి వాడకం సమాజంలో విపరీతంగా ఉన్నారని అన్నారు. గ్రామాలలో ఎవరైనా




గంజాయి, మాదకద్రవ్యాలు సేవించువారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908కు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో రాయపోల్ ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే

**సిద్దిపేట (ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలు అపోహలు వీడాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురద జల్లే కార్య క్రమాన్ని మానుకోవాలని ఎర్రబోలు రాజారెడ్డి హితవు పలికారు.ప్రతిపక్షాలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే ప్రక్రియ చేస్తుందని, అర్హులైన అందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను విడతల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.



ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది నిరంతర సాగే పథకం తప్పకుండా అర్హులందరికీ అర్హులైన వారందరికీ వస్తాయి ఇటీవల అందిస్తున్న సన్న బియ్యం చరిత్రలను నిలిచిపోయావు ఒక అద్భుతమైన ఘట్టం ఇది తెలంగాణ ప్రజలకు వరం అన్నారు.. రైతుబాంధవుడు రేవంత్ రెడ్డి 9 రోజుల్లో 9000 కోట్లు రికార్డు స్థాయిలో రైతు భరోసా నిధులు జమ 70 లక్షల మంది రైతన్నలకు భరోసా రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం అని అన్నారు

# వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి

**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం మండలం కేంద్రంలోని అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల పనులనుపరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా బేస్మెంట్ లెవెల్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## మానవసేవ మాధవసేవ.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జీఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు

ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న ..



**కల్హే ర్. 25.జూన్. ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మార్డి గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే జీ.ఎం.ర్.ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. కల్హేర్ మండల పరిధిలో మంగలి గంగమ్మ నిరుపేద కుటుంబానికి నెల రోజుల పాటు సరిపడే నిత్యవసర సరుకులను అందజేసింది. ఈ కార్యక్రమం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్. సూచన మేరకు నిర్వహించబడింది. ఆ కుటుంబానికి ఆర్థిక మరియు మానసికంగా ధైర్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సహాయ కార్యక్రమం చేపట్టారు. జీఎంఆర్ ఫౌండేషన్. ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్. తుకారాం. గుమ్మడి రఘువీర్.. స్థానిక యువకులు పాల్గొన్నారు

## పర్మిషన్ లేకుండా నడుపుతున్న షాహిన్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలిలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కింది దోడ్డి సతీష్




**కల్హే ర్. 25.జూన్. ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో పర్మిషన్ లేకుండా నడుపుతున్న షహీన్ స్కూల్ యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ ఎం.ఈ.ఓ. విశ్వనాథ్ వినతిపత్రం సమర్పించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో పాత ఐబీఎస్ స్కూల్లో ఈ సంవత్సరం కొత్తగా పర్మిషన్ లేకుండా షాహిన్ స్కూల్ పేరుతో అడ్మిషన్ తీసుకుంటూ,పిల్లల తల్లిదండ్రులు వద్ద విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు.కాబట్టి వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులు, తల్లిదండ్రులు నష్టపోకుండా అసత్య ప్రచారాలతో అడ్మిషన్లు తీసుకుంటూ స్కూల్ నడిపిస్తున్న షాహిన్ స్కూల్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూల్ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్ చంద్ర శేఖర్ ఉన్నారు..